రోడ్లు ఇలా.. జాతరకు పోవుడెలా ?

- జిల్లాలో అధ్వానంగా రహదారులు..
- ఇంకా పెద్దపల్లి- కాటారం రోడ్డు పనులు
- సమ్మక్క జాతర టైంలో మరమ్మతులు
- పనుల ప్రాంతాలు, మూలమలుపుల వద్ద కానరాని సూచిక బోర్డులు
- వాహనదారుల ఇబ్బందులు

పన్నూరు క్రాస్ వద్ద మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి

పెద్దపల్లి, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అడుగుకో గుంతతో వెక్కిరిస్తున్నాయి. ఈ నెల 21 నుంచి 25 దాకా తెలంగాణ కుంభమేళా మేడారం జాతరకు జిల్లా మీదుగానే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపనుండగా, రోడ్లు ఇలా ఉంటే..? జాతరకు పోవుడెట్లా..? అని భక్తులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. పలుచోట్ల రోడ్లు ఇరుగ్గా గుంతలమయమై ఉండడం ఒకెత్తయితే, ఎప్పుడో పూర్తికావాల్సిన పెద్దపల్లి-కాటారం ప్రధాన రహదారి మరమ్మతులు ఇంకా కొనసాగుతూనే ఉండడం, అది కూడా జాతర టైంలోనే జరుగుతుండడం ప్రయాణానికి ఇబ్బందికరంగా మారుతున్నది. ఇదిలా ఉంటే పనులు చేస్తున్న ప్రాంతంలో సూచికబోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే ఏర్పాటు చేయాలని అమర్చాలని కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై ఇబ్బందులు

పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి మేడారం జాతరకు 135కిలో మీటర్ల దూరం. పెద్దపల్లి నుంచి మంథని వయా కాటారం మీదుగా ములుగు జిల్లాలోని మేడారానికి వెళ్లాల్సి ఉంటుంది. గోదావరిఖని నుంచి అయితే 125కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అదే మంథని నుంచి అయితే 100కిలో మీటర్లు ప్రయాణిస్తే చేరుకోవచ్చు. అయితే పెద్దపల్లి జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే భక్తులు మంథని ఫ్లైఓవర్ క్రాస్ వద్ద నుంచి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఆ మూల మలుపు వద్ద రోడ్డు డ్యామేజీ అలాగే ఉంది. అక్కడి నుంచి మంథని మీదుగా వెళుతుంటే సెంటినరీకాలనీ వద్ద నుంచి బేగంపేట దాకా 3కిలో మీటర్ల రహదారి విస్తరణ, పునరుద్ధరణ పనులను ఆలస్యంగా మొదలు పెట్టడంతో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రయాణికులకు ఈ మూడు కిలో మీటర్ల ప్రయాణంగా ఇబ్బందికరంగా మారింది. బేగంపేట వద్ద నుంచి ఆదివారం పేట వరకు సైతం ప్రధాన రహదారి బాగా దెబ్బతినడంతో అక్కడా ఇబ్బంది పడుతున్నారు. తిరిగి మంథని నుంచి కాటారం దాకా దాదాపుగా 100కిలో మీటర్ల రహదారిపై వెంకటాపూర్ క్రాస్ రోడ్డు నుంచి అడవి సోమన్‌పల్లి బ్రిడ్జి దాకా మూడు కిలో మీటర్ల రహదారి నిర్మాణాన్ని ఇంకా చేపడుతుండడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతున్నది. పెద్దపల్లి నుంచి కాటారం దాకా 135కిలో మీటర్ల ప్రధాన రహదారిపై చాలా చోట్ల గుంతలు ఉన్నాయని, వాటిని వెంటనే పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే గోదావరిఖని – మేడారం రూట్‌లో గోదావరిఖని–మంథని మధ్య పలు చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి.

ప్రమాద సూచిక బోర్డు లేవి

జాతరకు ప్రధాన మార్గంలో పనులు జరుగుతున్న ప్రాంతాలతోపాటు మూలమలుపులు వద్ద ప్రమాద సూచికలను పెట్టడం సహజం. అలాగే భక్తులు ఎక్కడా కన్ఫ్యూజ్ కాకుండా మేడారానికి సులభంగా వెళ్లేందుకు రూట్ బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా లేవు. పెద్దపల్లి–మంథని క్రాస్ రోడ్డు వద్ద, గుండారం, కమాన్‌పూర్, పన్నూరు, బేగంపేట, రామయ్యపల్లి, గంగాపురి, మంథని, సూరయ్యపల్లి, ఎక్లాస్‌పూర్‌ల వద్ద ప్రమాద సూచికలు, మేడారం రూట్ మ్యాప్‌లు పెట్టాలి. సుందిళ్ల, ముస్త్యాల, యైటింక్లైన్ క్రాస్, సింగిరెడ్డిపల్లి, చందనాపూర్, బెస్తపల్లి, సిరిపురం, సుందిళ్ల బ్యారేజ్ రోడ్, గుంజపడుగు, నాగారం, మల్లెపల్లి, మంథని డిపోఏరియా, మంథని ఐఓసీ బంక్ పీవీ చౌరస్తాల్లో ప్రమాదకర మూలమలుపుల వద్ద పెట్టాల్సి ఉన్నా, మరిచారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే రూట్ మ్యాప్‌లు, మూల మలుపుల వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సెంటినరీకాలనీ వద్ద మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి

సా..గుతున్న పనులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డు మంథని –కాటారం ప్రధాన రహదారి. నేటి నుంచి జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ రోడ్డు గుండా రద్దీ ఉంటుంది. అయితే నాగెపల్లి వద్ద ఇంకా రోడ్డు పనులు కొనసాగుతుండడంతో దుమ్ము లేస్తున్నది. మరమ్మతులు చేస్తున్నట్లు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఒకెత్తయితే, దుమ్ము లేవకుండా కనీసం నీళ్లు కూడా చల్లకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

జెండాలు పాతి వదిలేశారు..

ఈ చిత్రంలో కనిపిస్తున్న రోడ్డు పెద్దపల్లి – మంథని – కాటారం ప్రధాన రోడ్డు. ఇది గతంలో సింగిల్ రోడ్డు ఉండగా, డబుల్ రోడ్డుగా విస్తరించారు. అయితే మధ్యమధ్యలో కొన్ని బ్లాక్‌లను వదిలేశారు. వాటి మరమ్మతులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగా ఇటీవల రామగిరి మండలం కల్వచర్లలో మరమ్మతులు పూర్తి చేశారు. అయితే పనులు చేసే టైంలో రోడ్డు మధ్యలో జెండాలు పాతారు. అయితే పనులు పూర్తయినా వాటిని అలాగే వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తొలగించాలని కోరుతున్నారు. వాస్తవానికి ఈ రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడో పూర్తి చేయాల్సి ఉండగా, ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంతోనే జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

సెంటినరీకాలనీ వద్ద మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి

సెంటినరీకాలనీ వద్ద మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి మట్టి చదును చేస్తున్న బ్లేడ్ ట్రాక్టర్

మంథని మండలం ఆరెంద క్రాస్ వద్ద రోడ్డు పరిస్థితి

'నమస్తే' కథనానికి స్పందన

కౌన్సిల్ సమావేశాలకు లైన్ క్లియర్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 20: రామగుండం కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశాలకు లైన్ క్లియర్ అయింది. నాలుగు నెలలుగా కౌన్సిల్ మీటింగ్‌లు జరగక, డివిజన్లలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. మరికొన్ని పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో 'నమస్తే తెలంగాణ' లో సోమవారం 'ఇక కౌన్సిల్ సమావేశాలు లేనట్టేనా..? శీర్షికన కథనంలో ప్రచురితమైంది. స్పందించిన మేయర్ బంగి అనిల్‌కుమార్ ఈనెల 22న 8వ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

వనరులను సద్వినియోగం చేసుకోవాలి

మంథని రూరల్, ఫిబ్రవరి 20: విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. మండలంలోని నాగారం పంచాయతీలో పౌర పతన మందిరాన్ని అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన లైబ్రరీని నిరుద్యోగ యువతీయువకులు, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఎంపీపీ కొండా శంకర్, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ ప్రత్యేక అధికారి జనార్దన్ పాల్గొన్నారు.

జేఎన్టీయూలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్

రామగిరి, ఫిబ్రవరి 20: మంథని జేఎన్టీయూ కళాశాలలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంల ఏర్పాటుకు పరిశీలిన చేసినట్లు కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పిస్తున్నామని వెల్లడించారు. జేఎన్టీయూలోని పలు గదులు, హాలులను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ మంగళవారం పరిశీలించారు. వారి వెంట మంథని ఆర్డీవో హనుమా నాయక్, ఎన్నికల డీటీ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 20 : శాతవాహన యూనివర్సిటీ ఇటీవల ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతారెడ్డి మంగళవారం తెలిపారు. బీకాం, బీఎస్సీ విభాగంలో వంశీకృష్ణ (9.31), ఉమైమా (9.25), సాహితి (9.02), సౌమ్య (9.01) సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే 7.0 జీపీఏపైన 76 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.

'సాట్'లో గాయత్రి విద్యార్థులకు ర్యాంకు

ఇటీవల ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ ఆప్టిట్యూట్ టెస్ట్ (సాట్) ఇంటర్ స్టేట్ ఒలింపియాడ్–2024లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు భూసారపు వీక్షిత్ (8వ తరగతి) స్టేట్ ఫస్ట్ ర్యాంకు, శిఫానా అంజమ్ (9వ తరగతి), కొమురవెల్లి కార్తీక్ (6వ తరగతి) స్టేట్ సెకండ్ ర్యాంకుతో పాటు మరో 12 మంది విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్‌తో పాటు కరస్పాండెంట్ రజనీదేవి మంగళవారం అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విజయ్, టీచర్లు రజియొద్దీన్, నాసియా ఉన్నారు.

సమ్మక్క జాతరకు వేళాయె..

ఓదెల, ఫిబ్రవరి 20: కొలనూర్ గుట్టలో జరిగే జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాదాపు 50 ఏళ్ల క్రితం ఇక్కడ జాతర స్వయంభూగా వెలిసినట్లు భక్తులు చెబుతుంటారు. ఇక్కడికి మహారాష్ట్రతో పాటు హైదరాబాద్, ఇతర ప్రాంతాల పెద్ద సంఖ్యలో వస్తుంటారని, ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవ కమిటీ చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి తెలిపారు. జాతర ఏర్పాట్లను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ జగదీశ్ పరిశీలించారు. వారి వెంట పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి, నాయకులు కర్రె సంజీవరెడ్డి, కొల్లూరి చందు, రేగుల తిరుపతి, కొంగర అనిల్‌యాదవ్, కొలిపాక వెంకటి ఉన్నారు.

పెండ్లిపోరు గుట్టలో

ఎలిగేడు, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని పెండ్లిపోరు గుట్టలో సమ్మక్క జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వరరెడ్డి తెలిపారు.

కొలనూర్ గుట్టలోని జాతర వ్యూ

సుల్తానాబాద్ మండలంలో నాలుగు చోట్ల..

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 20: మండలంలోని నీరుకుళ్ల మానేటి రంగనాయకస్వామి ఆలయం, నారాయణపూర్, గర్రెపల్లి తిరుమల్లయ్య గుట్ట, తొగర్రాయిలోని గుడిబండ జాతర నిర్వహించనున్నారు. గర్రె పల్లిలోని జాతర ప్రాంతంలో మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవార్ల గద్దెల వద్ద పూజలు చేశారు. జాతర సమీపంలోని హనుమాన్ ఆలయం వద్ద మరమ్మతులను మాజీ కో–ఆప్షన్ సభ్యుడు తాటి హన్మంతరావు సొంత డబ్బులతో చేపట్టారు. నీరుకుళ్లలో 46 ఏళ్ల నుంచి జాతర నిర్వహిస్తున్నారు. గర్రెపల్లిలో 42 ఏళ్లుగా, తొగర్రాయిలో 46 సంవత్సరాలు జాతర నిర్వహిస్తున్నారు.

పెద్దపల్లి జిల్లాలో సమ్మక్క-సారలమ్మ జాతర నేటినుంచి ప్రారంభం కానుంది. జిల్లాలోని ఆయా గ్రామాల్లో జాతర నిర్వహించే ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు, స్నానాల గదులు, షవర్లు తదితర మౌలిక వసతులు కల్పించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును సిద్ధం చేశారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్కను గద్దెలపైకి తీసుకు రానున్నారు. భక్తులు శుక్రవారం అమ్మ వార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారు. శనివారం అమ్మ వార్లు వనప్రవేశం చేయనున్నారు.

నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర...

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 20: మండలంలోని తుర్కలమద్దికుంట, హన్మంతునిపేట, పెద్దకల్వలలో అమ్మవార్ల జాతర నిర్వహించనున్నారు. హన్మంతునిపేటలో 42 ఏళ్లుగా , తుర్కలమద్దికుంటలో 2008 నుంచి జాతర నిర్వహిస్తున్నారు. పెద్దకల్వలలో హుస్సేన్ మియా వాగు సమీపంలో జాతరకు నిర్వహణకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. జాతర ప్రాంతాలను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ,సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్ సందర్శించారు.

మీర్జంపేట, పెగడపల్లిలో..

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి20: మీర్జంపేట శివారులో మానేరు ఒడ్డున 1978 నుంచి, పెగడపల్లిలో హుస్సేన్‌మియా వాగు ఒడ్డున 1982 నుంచి జాతర నిర్వహిస్తున్నారు. ఆ మీర్జంపేటకు దాదాపు 2లక్షల మంది పెగడపల్లికి సుమారు 50వేల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు తెలిపారు.

9 గ్రామాల్లో జాతర ఏర్పాట్లు

ధర్మారం, ఫిబ్రవరి 20: ధర్మారం, నంది మేడారం, బొట్లవనపర్తి, దొంగతుర్తి, ఎర్రగుంట పల్లి, కటికెనపల్లి, కొత్తూరు, చామనపల్లి,నర్సింగాపూర్‌లో అమ్మవార్ల జాతర నిర్వహణకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశాయి.

అబ్బాపూర్, తేలుకుంటలో..

జూలపల్లి, ఫిబ్రవరి 20 : అబ్బాపూర్ పోశమ్మ గుట్టల్లో 2002 నుంచి వనదేవతల జాతర నిర్వహిస్తున్నారు. ఏటా ఇక్కడికి 25 వేల దాకా భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారు. తేలుకుంటలోని రామప్ప గుట్టల్లో 1995 నుంచి జాతర నిర్వహిస్తున్నారు. ఏటా దాదాపు 15 వేల మంది భక్తులు వన దేవతలను దర్శించుకుంటారు.

గోదావరిఖని, గోలివాడలో..

ఫర్టిలైజర్‌సిటీ/అంతర్గాం, ఫిబ్రవరి 20: గోదావరిఖనిలోని గోదావరి ఒడ్డున, అంతర్గాం మండలం గోలివాడ సమీపంలోని గోదావరి తీరంలో వనదేవతల జాతర ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ పరిశీలించారు. మినీ మేడారంగా పేరుగాంచిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సమ్మక్క జాతర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ అధికారులు, జాతర కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ సుజాత, ఈవో కాంతారెడ్డి, గోలివాడ ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్రు హన్మాన్ రెడ్డి, గోదావరిఖని జాతర కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బంగారు రాజయ్య, మోహన్‌రెడ్డి, కనకయ్య, పారుపల్లి రాజలింగం ఉన్నారు.

జాతరలో పటిష్ట భద్రత

గోదావరిఖని గోదావరి ఒడ్డున, అంతర్గాం మండలం గోలివాడ గోదావరి తీరాన జాతరలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా భక్తులు సహకరించాలని, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ కోరారు. జాతర భద్రతను పరిశీలించిన ఏసీపీ బందోబస్తుపై పోలీసు సిబ్బంది, అధికారులతో సమావేశమయ్యారు. జాతరలో 16 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. సీఐ, ఇద్దరు ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, హోంగార్డులు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మహిళల భద్రత కోసం మహిళా సిబ్బంది, షీ టీమ్స్, నేరాలు జరుగకుండా మఫ్టీ టీమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. భక్తుల అత్యవసర నిమిత్తం పోలీసు కంట్రోల్ గది ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు. సెల్ నంబర్లు 87126 56515, 87126 56524, 87126 56527 లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

కాల్వశ్రీరాంపూర్ : మీర్జంపేటలో సమ్మక్క- సారలమ్మ గద్దెలు

నేటి నుంచి వన దేవతల ఉత్సవాలు

మంథని/మంథని రూరల్/ కమాన్‌పూర్/ ముత్తారం: సమ్మక్క–సారలమ్మ జాతరకు పలు గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మంథని మండలం గోపాల్‌పూర్, ఖానాపూర్, కమాన్‌పూర్ మండలంలోని గుండారం, పెంచికల్‌పేట, ముత్తారం మండలం ఖమ్మంపల్లి, ఓడెడ్, మైదంబండలో వన దేవతల జాతర బుధవారం నుంచి ప్రారంభంకానుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, ఇతర శాఖల అధికారులు పలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

ఫర్టిలైజర్ సిటీ : గోదావరి ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రాంగణం

రామగుండం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి, ఫిబ్రవరి20: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు పెద్దపల్లి నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని పెద్దపల్లి క్యాంపు ఇన్‌చార్జి, జగిత్యాల డిపో మేనేజర్ సునీత తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ మైదానం నుంచి మేడారానికి ఇప్పటి వరకు 43 ట్రిప్పుల ద్వారా 1974 మంది భక్తులను ప్రత్యేక బస్సుల ద్వారా చేర్చామని వెల్లడించారు. మేడారం వెళ్లేందుకు పెద్దపల్లి నుంచి 24 ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ప్రత్యేక ఆర్టీసీ బస్సులో వెళ్లాలని ఆమె కోరారు.

తల్లీబిడ్డల దర్శనానికి తరులుతున్న భక్త జనం..

మంథని, ఫిబ్రవరి 20: తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు మంథని డివిజన్‌లోని భక్తులు మంగళవారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. బుధవారం నుంచి జాతర ప్రారంభం కానుండడంతో భక్తులు మేడారం బాట పట్టారు. మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం ఆర్టీసీ సంస్థ ప్రత్యేకంగా 210 సర్వీసులను నడిపిస్తున్నది. బస్టాండ్‌లో భక్తులకు నీడ కోసం టెంట్లు, టాయిలెట్లు, తాగునీటి సౌకర్యంతో పాటు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. పాటు వైద్య సేవలను సైతం అందుబాటులో ఉంచారు. ఉదయం నుంచి రాత్రి వరకు మేడారం వెళ్లే భక్తులతో మంథని బస్టాండ్ కిక్కిరిసింది.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 20: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని హరిహర ఆలయ ప్రాంగణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళ వారంతో ముగి శాయి. ఈ నెల 16 నుంచి 20వరకు అలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున మహా పూర్ణహుతి, అష్ట దిక్పాల కుల బలి, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి చక్ర స్నానం చేయించి స్వామివారి ఏకాంత సేవ అనంతరం మంగళ శాసనాలు అందజేసి తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, వడ్లూరి లత, భర్త వడ్లూరి రాజమల్లు, వయస్సు: 48 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం. 1-151, గడిమహల్ లొకాలిటీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ జిల్లా పెద్దపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ జిల్లా పెద్దపల్లి మండలము సుల్తానాబాద్, రెవెన్యూ గ్రామము పూసాల, సుల్తానాబాద్ మున్సిపాలిటీ గారు లోని ఇంటి నివేశన ఖాళీస్థలము సర్వే నెంబరు 255/1 లో విస్తీర్ణము 500.00 చదరపు గజములకు (4 గుంటల 13 పైసలు) సరియగు చదరపు మీటర్లు 418.05 అగును, ఈ ఖాళీ స్థలమునకు హద్దులు, లోకల ఈ హద్దులు.
తూర్పు : రాచూరి నర్సింగరావు గారి ఖాళీస్థలము
పడమర : రోడ్డు
ఉత్తరం : కల్వల ప్రభాకర్ & కల్వల శ్రీనివాస్ గార్ల ఇల్లు
దక్షిణం : కుంట గట్టయ్య గారి ఖాళీస్థలము
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుమన్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాణిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI
O.S. No. 06 of 2024
Between:
Velpula Gangamma & Others ...Plaintiffs
Vs
Velpula Venkati & others ...Defendants
To,
All Concerned ...Defendant No.9
NOTICE
Whereas the above named Plaintiffs have filed a suit for declaration, declaring the plaintiffs are the legal heirs of deceased late Kannuri Rajaiah and Kannuri Pochamma. The said case is posted on 28-02-2024 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
" By Order of the Court "
Sd/- KVLN Hari Babu & B. ANJANEYULU, Advocate
Manthani. Cell: 9014222255

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, KUDIKALA RAMA DEVI, R/o. 12-281/2/B, Kakatiya Cly., Huzurabad, Karimnagar, TS. Changed My Name as MANCHIKATLA RAMADEVI, W/o. Manchikatla Bhasker.
NT-311773
★I, PEECHU SRINIVAS, S/o. Peechu Parthap Reddy, R/o. 2-19, Reddy Wada Galipalli, Ellanthakunta, Rajanna Dist., Sircilla, TS. Changed My Name as PEESU SRINIVAS REDDY, S/o. Peesu Parthap Reddy.
NT-311773
★I, BOMMIDI RAJAM, S/o. Bommidi Pedda Rajaiah, R/o. 4-66, Ramalachakkapeta, Metpally, Jagityal, TS. Changed My Name as BOMMIDI RAJAIAH.
NT-311773
★I, MUTHYALA NAVYA, W/o. Muthyala Bhanuchandar, R/o. 2-80, Malkapur, Boinpalli, Rajanna Sircilla, TS. Changed My Name as MUTYALA NAVYA, W/o. Mutyala Banuchender.
NT-311773

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194